డాక్టర్. పరుచూరి రాజారామ్

# సైకో సైతాన్

విశాలమైన ఆమె కళ్ళల్లోకి, అమాయకంగా వున్న ఆమె కళ్ళల్లోకి కళ్ళలోతుల్లోకి చూస్తు న్నాడు రాజా.

"బ్రౌనీ" మార్దవంగా పిలిచినా రగుల్తున్న కోరిక నాళాల్లో లావా ప్రవహిస్తున్నదని తెలియ జేసింది. ఆమె కళ్ళార్పకుండా చూసి, సిగ్గు తెలియకుండా దాచుకుని తలవల్చుకుంది.

సునీతను కొన్ని సందర్భాలలో 'బ్రౌనీ' అంటాడు.

"నేను చెప్పేవేవీ నీకర్థం కావు. అంత పరి జ్ఞత మనస్కవు కాదు నువ్వు. అయినా మోసం చేయటం నాకిష్టంలేదు. ఎన్నో సంవత్సరాలు నువ్వు రగిలిపోయి నన్ను నేనే రగిలించుకునేలా చేశావు. ఇవాళ ఈ మాత్రం అవకాశం వచ్చింది. ఇంకా సందిగ్ధంలోనే వున్నావు. ఈ కొద్ది క్షణాల్ని గతంలోలాగే అన్యాయం చేస్తావు. నేనూహించినదెప్పుడూ జరగకుండా ఉండలేదు. అందుకే...పోనీ...మళ్ళీ ఎన్నాళ్ళకో! విడి పోయే ముందు...జ్ఞాపకం బాధగా కాక... అందంగా వుంచుకుందాం"

రాజా చేతులు బ్రౌనీ భుజాల మీదుగా సన్నని నడుం దగ్గరకొచ్చి ఆగిపోయాయి. బట్టలు తన కోసమే సృష్టించారా అన్నట్లున్న రేమాండ్స్ బెల్ బాటమ్ పాంట్‌లో విమల్ సృష్టించిన అత్యంత ఆధునికమైన షర్ట్ లోపల వేసుకుని పచ్చగా మెరిసిపోతున్న రాజా వంక ఒక క్షణం చూసి తలదించుకుంది.

రాజా చేతులు బ్రౌనీని తనకేసి లాగుతు న్నాయి. బ్రౌనీ ఇష్టానికీ, భయానికీ మధ్యగా నిరోధిస్తుంది.

"బ్రౌనీ ఇంత డెలికేట్‌గా వుంటావు. నా రెండు చేతుల్నీ రెసిస్ట్ చేసే బలం వుందా నీకు? పోనీ నీకిష్టం లేకపోతే వద్దు"

బ్రౌనీ తల మరీ వంచుకుంది. లేత నీలిరంగు షిఫాన్ చీరలో ఎత్తుగా, సన్నగా నాజూగ్గా హుషా రుగా కనబడుతున్న బ్రౌనీ రాజాకు చేరువయి పొట్టిగా కనబడుతోంది.

"నా జీవితంలోకి వచ్చిన ఒక ఆడది..." ఏదో చెప్పబోతున్నాడు రాజా. ఆడది అని విన పడగానే బ్రౌనీ గభాలున తల ఎత్తి రాజాని సూటిగా చూసింది. రాజా ఆమె నడుము చుట్టూ వేసిన చేతులు తీయకుండా "ఆడది అంటున్నా నని కోపం వచ్చిందా? అదంతే. కొందర్ని అలాగే సంబోధించాలి. తెలుసుకోకుండా కోపం ఎందుకో?"

బ్రౌనీ మళ్ళీ తలవాల్చింది. రాజా చేతులు బ్రౌనీని హత్తుకోవాలని దగ్గరకు లాక్కుంటూనే వున్నాయి. క్షణాలు ఖర్చయిపోతున్నాయి.

**రాజాకు ఎయిర్‌వేస్ వాళ్ళ క్యాలెండర్‌మీద బొమ్మ కళ్ళముందు కదిలింది. ఆ క్యాలెండర్ మీద వాళ్ళు చిన్న అండర్‌వేర్‌తో వున్న నీగ్రో సుందరి బొమ్మ వేశారు. రాజా ఆ నీగ్రో సుందరిని ఊదరించుకోలేదు.**

పోయిన క్షణం మళ్ళీ రాదు. అయినా బ్రౌన్ మనసు విప్పలేదు. అసలు బ్రౌనీ అంతే. అందుకే తపిస్తూ...జపిస్తూ...అన్ని చెప్తున్నాడు రాజా. చెప్పవలసినవి అలాగే ఉండిపోయాయి. అవే లాగూ చెప్పేందుకు అవకాశం రాదు. రాలేదు.

"బ్రౌనీ! ఇలాగే దగ్గరకు తీసుకోలేదనీ... ముద్దు పెట్టుకోలేదనీ...తోటకూరలో పురుగులా తీసేసింది ఒక ఆడది. నీ ఇష్టానికి వ్యతిరేకంగా ద...దగ్గరకు తీసుకుంటే నువ్వు దూరమయ్యేలా వున్నావు. బ్రౌనీ, జీవితాంతం గుర్తుంచుకుందాం మళ్ళీ ఎన్నాళ్ళకో..."

రాజా చేతులు బలం పుంజుకున్నాయి. ముఖం మీద కొద్దిగా చెమటపట్టున్నది. ఉద్వేగంతో ఉన్న రాజా గుండెల చప్పుడు బ్రౌనీకి కూడా వినపడు తున్నది. మళ్ళీ అవే చూపుల్తో అమాయకంగా లోతుల్లోకి చూస్తూ బ్రౌనీ తలఎత్తింది.

"ఊ" అంది బ్రౌనీ.

"మాటలు కరువైనాయా! ఊఁ అని తల దించేసుకుంటే" పొదుపుకుంటూ అన్నాడు.

ఎక్కడో లోయలో సన్నగా ఏదో జ్వలి స్తోంది. రాజాని కనిపించకుండా దహిస్తోంది. బ్రౌనీలో ఏదో చలనం. ఒక్క క్షణం హత్తుకు పోయింది.

రాజా ఒక చేత్తో బ్రౌనీ చుబుకాన్ని పైకెత్తి గాఢంగా ముద్దు...

బ్రౌనీ తల దించేసింది. చేత్తో తోసెయ్యకుం డానే రాజానుంచి దూరం జరిగింది.

"ఇంక చాలు" అంది బ్రౌనీ.

బ్రౌనీ గొంతు అదేం విచిత్రమో శ్రావ్యంగా ఉండదు. కానీ ఆ కంఠం మెదడులోని చీకటి పొరల్లోపలినుండి కోరికల్ని కెలికి కెలికి బయ టకు లాగుతుంది.

"బ్రౌ నీ...ఏ మి టి చాలు? నేనేమని చెప్పాను? దాచుకునే జ్ఞాపకంతో విడిపోవా లన్నావు. ఇదివరకు అవకాశాల్ని పాడుచేశావు. ఇప్పుడయినా...ఇంత వరకయినా...బ్రౌ నీ...

తమకంతో రాజా ఆమె నుదుటిమీద ముద్దు పెట్టుకుంటున్నాడు. సున్నితంగా కనురెప్పలు ముద్దాడాడు.

బ్రౌనీలో సంచలనం. ఒక క్షణం బల్లిలా రాజాను కరుచుకుపోయి మళ్ళీ విడివడింది.

అదో లోకాల్నుండో శిఖరాగ్రాలనుండో వచ్చిన శబ్దంలాగున సన్నగా "ఊఁ ఊఁ"

బ్రౌనీ మెలికలు తిరిగింది.

చేరువవుతూ కాదు.

దూరమవుతూ బ్రౌనీ మెలికలు తిరిగింది. రాజా తీ పపాటు నిరుత్సాహపడ్డాడు. క్షణంతో

జారిపోతోంది స్వర్గం. బ్రౌనీకి దాని విలువ తెలియదు.

బ్రౌనీ విల్ రిపెంట్ లేటర్ ఫర్ ది లాస్ట్ ఆపర్చ్యూనిటీ.

రెండు చేతులు నడుం చుట్టూ వేసి బలంగా దగ్గరకు లాక్కున్నాడు.

బ్రౌనీ విల్లంబులా వెనక్కు వంగింది. అతడికి బ్రౌనీ పెదవులందలేదు. బ్రౌనీ ముఖాన్ని వెనక్కు వంచే ప్రయత్నంలో పొరలు పొరలుగా కోర్కెల కొసలు చేరువవటం రాజాని రెచ్చగొట్టింది.

"ఇం...క...చాలు...ఊఁ...ఊ" అది నిరోధించటం కాదు. ఆహ్వానించటం అంతకంటే కాదు. చేదు అనుభవం గాబోతున్న తీపి అనుభవం!

రాజా ఇంక భరించలేకపోయాడు. పొదివి పట్టుకుని బ్రౌనీ పెదాలమీద గాఢంగా ముద్ర వేశాడు.

అంతే బ్రౌనీ అతడి చేతుల్లో...స్పృహ తప్పినట్లనిపించింది రాజాకి.

బరువు పూర్తిగా చేతులపైన పడగానే తొట్రుపడి సర్దుకుని బ్రౌనీని అక్కున చేర్చుకున్నాడు.

"బ్రౌనీ...వాట్ హేపెన్డ్..." రెండు క్షణాలు...అంతే!

రాజా అకస్మాత్తుగా బ్రౌనీ నడుంచుట్టూ వేసిన చేతులు తీసేశాడు

"ఇంక...చాలు..." ముద్దగా అంది బ్రౌనీ.

* * *

అప్పటికి సునీతకింకా పెండ్లి కాలేదు. విడీవిడని మొగ్గలా వుండేది. ప్రైవేట్ కంపెనీలో ఎగ్జిక్యూటివ్‌గా పని చెస్తున్నాడు రాజా. రాధ, రాజా భార్య లెక్చరర్‌గా పనిచేస్తోంది. రాజా వారానికి రెండు రోజులైనా కేంప్‌లకు వెళుతుండేవాడు. ఆంధ్ర ప్రాంతం అంతా తిరుగుతుండేవాడు. ఇంకా పిల్లాజెల్లా బాదరబందీ ఏమీలేదు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అనగానే రాజా తయారయేటప్పటికి ఆమె కూడా తయారయేది. కారులో ఆమెను కాలేజీ దగ్గర డ్రాప్‌చేసి కంపెనీకి వెళ్ళిపోయేవాడు. సాయంత్రం తిరిగివస్తూ కాలేజీ వద్దకు వచ్చి ఆమెను పికప్ చేసుకుని ఇంటికి వచ్చేవాడు.

ఆ రోజు కాలేజిదగ్గర కారాపుతూనే రాధతో పాటు మరో అమ్మాయిని చూశాడు. సునీత అని పరిచయం చేసింది. క్రితం సంవత్సరంవరకూ తన స్టూడెంట్ అనీ, ప్రైవేట్‌గా పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తోందనీ చెప్పింది. తన సహాయం కోసం, సలహాకోసం ఇకనుండి తరచూ



సునీత లేడి కళ్ళతో రాజావంక చూసి నమస్కరించింది. ఆ కంఠం! ఆ శ్రావ్యతలేని కంఠంలో అంతరాంతరాల్లో అధో భాగంలో సంచలనం తెచ్చే కంఠం, సునీతను నిశితంగా చూసేట్లు చేసింది.

ప్రతినమస్కారం చేసిన రాజా సునీతను పైనుండి క్రిందిదాకా పరకాయించి చూశాడు. ప్రక్కనే భార్య చూస్తున్నదనే విషయం మరచి పోయి మరీ చూసి, తనను తాను సంబాళించుకుని కారు స్టార్ట్ చేశాడు. రాజా భార్య సునీత గురించి చెప్పింది.

"సునీ చాలా ఇంటెలిజెంట్. నా స్టూడెంట్స్ అందరిలోకీ వయసులో చిన్నది. చదువులో పెద్దది. ఏ విషయమైనా సరే, ఈజీగా అర్థం చేసుకుంటుంది..." ఆమె చెబుతున్న మాటలు రాజా చెవిలో ఇటునుంచి దూరి అటు వెళ్ళిపో తున్నాయి.

రాజాకు ఎయిర్ వేస్ వాళ్ళ క్యాలెండర్ మీద బొమ్మ కళ్ళముందు కదిలింది. ఆ క్యాలెండర్ మీద వాళ్ళు చిన్న అండర్ వేర్‌తో వున్న నీగ్రో సుందరి బొమ్మ వేశారు. మామూలుగా నల్లని శరీరాల్ని చీదరించుకునే రాజా నీగ్రో సుందరిని చీదరించుకోలేకపోయాడు.

నలుపు ఎంత అందంగా వుండగలదో ఆ నీగ్రో సుందరి బొమ్మ చూసినప్పుడే అర్థమైంది రాజాకు. అది నలుపు కాదు. డార్క్ టాన్‌లాంటి నలుపు రంగు. ఆరోగ్యంగా మిసమిసలాడుతుంది. చాలా సార్లు కన్నార్పకుండా ఆ నిగారింపువేపే చూసే వాడు!

సునీత సబ్జక్ట్స్ గురించి ఆమెకేదో చెబు తున్నది. రాజా చెవిలో సునీత గొంతు చక్కిలి గింతలు పెట్టింది. అయితే అది శ్రావ్యమయిన కంఠంకాదు.

కానీ...కానీ ఒక్కో స్త్రీ కంఠం కూడా కోరికల్ని రగిలించగలదని మొదటిసారి గీతారామ్ పాట వింటున్నప్పుడే తెలిసింది. 'బిరహీ గగన్ రోయే మేరె దో నయన్ రోయే' అని ఆ గాయని పాడుతుంటే ముఖ్యంగా 'బిర...హీ' అనేప్పుడు కావాలని చిలిపిగా కంఠంలో పలికించిన ఆ జీర అతన్ని రెచ్చగొట్టేది. మరలా నాజియాహసన్ లేకిన్...మేర దిల్...మేర దిల్...రోరహా...హై' అంటున్నప్పుడు అలాగే నరాలు పీకేసేవి! ఆ రెంటికీ మధ్యగా ఎక్కడో ప్రతి పలుకులోనూ అదే ఆర్తి...అదే పిలుపు...అదే వేదనకాని వేదన అన్నీ సునీత కంఠంలో ధ్వనించాయి.

"నీకు లిటరేచర్‌తో ఏ సలహా కావలసివచ్చినా ఆయన తీర్చగలరు. ఇంగ్లీష్ ఇంప్రూవ్ కావా లంటున్నావుగా ఆయనా పని తేలిగ్గా చేస్తారు" ఆమె చెబుతున్నది.

స్టీరింగ్ ముందు సర్దుకుంటున్నట్లుగా కదిలి రేర్ వ్యూలో సునీతను చూశాడు. సునీత తనవేపే చూస్తున్నది.

ఎందుకిలా చలిస్తున్నాను? భ్రమిస్తున్నాను? అనుకున్నాడు రాజా. ఇల్లు చేరారు.

డ్రెస్ మార్చుకుని డ్రాయింగ్ రూంలోకొచ్చే ప్పటికి సునీత ఒక్కతే కూర్చునుంది. ఆమె వచ్చింది.

"ఓ.కె! మీరిద్దరూ నేనేమైనా తినడానికి తెచ్చేలోగా సాహిత్య మొర్మొరాలు నవలండి" అంటూ నవ్వుతూ వెళ్ళిపోయింది.

"మీరేం చదువుతుంటారు? మీ ఫేవరెట్ అధర్స్ ఎవరు?"

సునీత కళ్ళెత్తి చూసింది. రాజాకు మొదటి సారిగా 'హై చీక్ బోన్స్' అందంగా వుండగలవని పించింది.

ఎండకు కమిలిన రంగు చర్మం—చామనఛాయ అందంగా వుంటుందని తెలిసింది. గాయకుల కాదివాళ్ళ గొంతుల్లో కూడా అణగారిన కోర్కెం మరల చేతన విస్ఫోటంగా ధ్వనిస్తుందని



## బీద కుటుంబం

అది దీనజనోద్ధరణ సంవత్సరం. అయిదో క్లాసు టీచరు...తన స్టూడెంట్స్‌కు ఓ వ్యాస రచన పోటీని నిర్వహించింది. ఆ పోటీలో... ఓ 'బీద కుటుంబం' మీద వ్యాసం రాయాలి. సరళ రాసిన వ్యాసం ముచ్చటగా నాలుగు వాక్యాలలో ఉంది.

"రామారావుది ఓ నిరుపేద కుటుంబం. ఆయన భార్యా, పిల్లలుకూడా బీదవారే! వారి ఇంట్లో పనిచేసే పనిమనుషులుకూడా బీదవాళ్ళే! అంటే రామరావు కుటుంబం ఎప్పటికీ బీద కుటుంబంగా మిగిలిపోతుందన్న మాట."

—గురు (హైద్రాబాద్)


డా॥ పి. వి. కె. రావు A.

వైద్యవిద్వాన్ వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్టు

వివాహము వాయిదా వేయ నవసరములేదు



హస్తప్రయోగం దరముల బలహీనత శీఘ్రస్కలనముకు ఆయుర్వేద చికిత్స పోస్టుదారరా చికిత్స కలదు

రావూస్ క్లినిక్

టి.బి. రోడ్, తెనాలి

ఫోన్స్: 700. 1010

Suvarna Agencies Vijayawada







## యాపిల్ చెట్టు

"మీరు సరయిన సాగు పద్ధతుల్ని ఉపయోగించడం లేదండి. ఉదాహరణకు ఆ చెట్టు చూడండి... ఎంత నీరసంగా ఉందో... ఈ సంవత్సరం... దానికి కనీసం ఓ పదయినా యాపిల్స్ కాస్తాయని మీకు నమ్మకం ఉందా!" ఓ పల్లెటూరి రైతును దబాయించాడు వ్యవసాయ శాస్త్రంలో డిగ్రీ ఉన్న రమణ.

"అవును బాబూ... కాయదు! ఎందుకంటే... అది యాపిల్ చెట్టు కాదుగా!" ముసిముసి నవ్వులు విరజిమ్ముతూ... అన్నాడు ఆ రైతు.

—గురు (హైదరాబాద్)

తెలిసింది. ఇంకా సునీత కళ్ళల్లో ఏమిటేమిటో చాలా తెలిశాయి! సునీతకు కోర్కెలున్నాయని కళ్ళు చెప్పాయి. నమ్రత తెచ్చుకుని, గొంతును అణిచి నెమ్మదిగా పలికితే, మంద్రంగా మాట్లాడితే, ఉన్నతంగా తారస్థాయిలో వాంఛలు మృదంగాలు మోగిస్తున్నాయి.

రాజా మనసులో సన్నని మూలుగు వినిపించింది. 'నో! నో! ఇర్రెసెస్టిబుల్' అంటూ మనసు మూలుగుతోంది.

"నాకు ఫిక్షన్‌కంటే కలగాపులగంగా వుండే బయోగ్రఫీల్లాంటివి ఇష్టం! ఇర్వింగ్ స్టోన్ వ్రాసిన వన్నీ చదివాను!"

"వెరీ గుడ్! నాకూ ఇష్టమే...!"

మాటలు సాగటంలేదు. మరీ కళ్ళల్లోనే చూస్తున్నాడేమో చూపులు దించేసుకుంది. ఆమెకు సాయంచేసే నెపంతో చకచకా వంట గదిలోకి వెళ్ళింది. నడకలోని ఊపుకు పూర్తిగా మత్తెక్కిపోయినట్లనిపించింది. ఇద్దరూ టీ, బిస్కెట్లూ తెచ్చారు. రాజా సునీతనే చూస్తున్నాడు.

ఒక చేతికి పాత మోడల్ రిస్ట్ వాచీ. రెండవ చేతికి ఒకే ఒక బంగారుగాజు! ఎండకు కమిలిన రంగు చర్మంమీద గాజు వింత అందాన్ని ఒలకపోస్తున్నది. పసిపిల్లలకుండేలాగున సన్నగా చేతులమీద నూగు.

రాజాకి ప్రాక్పశ్చిమాల సెక్సాలజిస్టులలో ఎవరు చెప్పారో గుర్తురాలేదు. కానీ అలా వుండే వాళ్ళకి కామవాంఛ అధికమని గుర్తుకువచ్చింది.

సునీత రాకపోకలు హెచ్చాయి. వాళ్ళిద్దరూ మంచి స్నేహితులు.

ఆ రోజు రాధతో పనిచేసే లెక్చరర్ ఒకామెను హాస్పిటల్‌లో చేర్చారని వర్తమానం వచ్చింది. రాగానే హడావిడిగా బయల్దేరారు రాజా రాధ!

సునీతను ఇంటివద్ద వుంచేశారు.

"చాలా ఆలస్యం అయేలాగుంది! మీరు వెళ్ళండి! సునీత ఒక్కతే వుంటుంది పాపం! వీళ్ళ మనుషులెవరైనా వస్తే అప్పుడు ఫోన్ చేస్తాను. మీరు నన్ను తీసుకెళ్ళచ్చు!" అంది రాధ.

కారు రాజా కోర్కెలా కార్చిచ్చులా నిమిషాల్లో ఇల్లు చేరుకుంది.

"సునీతా! రాధ రావటం ఆలస్యమవుతుంది. హాస్పిటల్‌లో చేరినామె బంధువులు ఎవరైనా వస్తేగానీ రాధరాదు!..." సునీత అతడి కళ్ళల్లోకి చూసింది... మళ్ళీ అదే చూపు.

"ఊరికే కూర్చుని ఏం చేస్తాం. నా ఇంగ్లీష్ ఇంప్రూవ్ చేసే బాధ్యత మీదే గదా! ఏమైనా చెప్పండి!" అంది సునీత.

"ఏం చెప్పను!"

ఇంట ఎవరూలేరు. ఈ ఏకాంతం మరలా ఇలా దొరకదు. సంభాషణని డ్రైవ్ చేయాలి.

"సునీతా! ఎమిలీజోలా నవలలు చదివేవా? బాల్జాక్ కథలు చదివేవా? నీకవి ఇష్టమేనా! నాకు సెక్స్ సైకాలజీని సున్నితంగా స్పృశించిన కథలన్నా నవలలన్నా చాలా ఇష్టం!" ఒకసారి రాజాని చూసి తలదించుకుంది. మృదువుగా మెరుస్తున్న సునీత బుగ్గలు, నుదురు మీద ముందుకు తూలిన వంకీల జుట్టునే చూస్తున్నాడు రాజా?

ఈ క్షణం: ఈ క్షణమే తేలిపోవాలి.

ఈ క్షణమే కావాలి. నరాలు, మీటితే తెగిపోయే తీగల్లా బిగుసుకుపోతున్నాయి.


"నాకు ఇష్టంలేదు!" కోర్కెల్ని నిశీధిలో ప్రతిధ్వనించేలా వున్న సునీత గొంతు, నరాల్ని తెగేదాకా లాగేసింది. అయినా సునీతకు తన కోర్కె తెలియదు!! అందుకే రాజా "ఎందుకిష్టంలేదు?" అన్నాడు.

"మీరు చెప్పిన జోలా, బాల్జాక్‌ల మాట ప్రక్కనపెట్టి ఆలోచించండి! ఏముంది! ఎక్కువ కథల్లోనైనా నవలల్లోనైనా తప్పటడుగు వేసిన వాళ్ళని కోర్కెలు తీర్చుకున్నవాళ్ళని రచయితలు సమర్థిస్తారు. నాకదినచ్చదు!"

"ఏం! ఎందుకు నచ్చదు మనిషి యంత్రం కాదు! రేడియోలా ట్యూన్ చేసిన స్టేషన్ పలకటానికీ, స్టార్ట్ అయిన కారులా వెళ్ళటానికీ! 'తప్పటడుగు' అంటున్నావు! సమాజం అస్తవ్యస్తం కాకుండా వుండేందుకు రకరకాల సామాజిక నియమాలు! ఒక జాతి ధర్మం వేరొక జాతికి అధర్మం కూడా అవుతుంది. ప్రకృతి ధర్మాలు మనుషులు పెట్టినవి కాదు. ఆకలీ కామం ఇది ప్రకృతి ధర్మాలు. సామాజిక నియమాలు కావు! సమాజాన్ని ధిక్కరించలేరు. కోర్కెలు చావవు. కనుక నువ్వనే 'తప్పటడుగు' పడుతుంది. అందుకే రచయిత సమర్థిస్తాడు!"

సునీత చురుకైంది. చకచకా నడుస్తుంది...

మెంటల్ —మల్లిక్



పొదరసంలా ఆలోచిస్తుంది ! సునీత కళ్లుమాట్లాడ తాయి !!

సూటిగా రాజా కళ్ళల్లోకి చూసింది. ఆ కళ్ళ వెనక ఏందాగుందో రాజాకు తెలియదు !

క్షణాలు జారిపోతున్నాయి.

ఏ క్షణంలోనైనా ఫోన్ మోగుతుంది. రాధ రమ్మంటుంది ! లేచి నిలుచున్నాడు రాజా! రాజా చెప్పిన మాటలను వెనుదీస్తున్నట్లుగా సాలోచ నగా చూస్తూ అలాగే కూర్చుంది.

రాజా చెప్పెయ్యాలనుకున్నాడు. అడిగెయ్యా లనుకున్నాడు.

"సునీతా సత్యాన్ని సత్యంగా ఒప్పుకోవాలి ! నీకెపుడూ కోరికలు కలగలేదా ! నిజానికి కోరి కలు తీర్చుకోవలసిన సరైన వయసునీది! ఈ నీతులపేరిట అణగదొక్కితే అమూల్యమైన అవ కాశాలు చేజారి, తరువాత యాంత్రిక జీవనమనే రొచ్చులో ఏ అందమూ అనుభవం అందకుండా పోతాయి..."

సునీత చూస్తోంది. ఆ కళ్ళ వెనుక కోరిక కదిలింది. ఇబ్బందిగా కుర్చీలో కదిలింది సునీత.

"సునీతా ! నాకు చామనఛాయ అంటే అసలు ఇష్టంలేదు ! అలాంటిది నీ రంగు ఎంతో ఆకర్ష ణీయంగా అనిపించింది. నీ చీక్‌బోన్స్ ఇటాలి యన్ల మాదిరిగా ప్రత్యేకంగా నీకు అందాల్ని సంతరించిపెట్టాయి... నీపేరు అ ం ద ం గా నే వుందేమో కానీ నేను నిన్ను నీ రంగునిపట్టి 'బ్రౌనీ' అనాలనుంది ! అభ్యంతరమా ?"

ఆ కళ్లే అలాగే నిశ్చలంగా వున్నాయి ! కోరిక కదితే వేగం తగ్గినట్లు అనిపించింది. అలాగే చూస్తూ వుండిపోయింది.

అది భయమా ?

షాక్ తిన్నదా ?

తొందరపడ్డాడా !



### పూలు

కాంతానికి కామేష్‌మీద కోపం వచ్చింది.

"మన పెళ్ళయిన కొత్తలో రోజూ పూలు తెచ్చేవారు, ఇప్పుడేమయింది ?" అంది.

"ఏం చెయ్యను, ఇప్పుడాతోటకి గట్టి కాపలా పెట్టారు" చెప్పాడు కామేష్.


—ఎస్. రుద్రాణి (గుంటూరు)

రాజా గుండె బలంగా కొట్టుకుంటున్నది. వేగంగా కొట్టుకుంటున్నది. ఇదంతా రాధకు చెప్పదుగదా ? కోరిక భయాన్ని అణగదొక్కింది.

## డుండర్‌క్లుంపెన్

జయదేవ్
ఎల్చూనారాయణ్రావ్

(గతసంచిక తరువాయి)





## కొత్తపుస్తకం

"కన్నె పిల్లలు పెళ్ళి చేసికొనే ముందు తెల్సుకోవాల్సిన విషయాలు !" అనే పుస్తకానికి విపరీతమైన ప్రచారాన్ని చేశారు పబ్లిషర్స్.

ఆ పుస్తకాన్ని పోస్ట్‌లో పంపమని ఎందరో కన్నెపిల్లలు... మనిఆర్డర్లు చేశారు !

వారందరికీ... "వంటలూ... పిండి వంటలూ" అనే పుస్తకం దిరుగు టపాలో వచ్చింది.

—గురు (హైదరాబాద్)

"బ్రౌనీ ! ఐ వాంట్ యూ !"

బ్రౌనీలో తొట్రుపాటులేదు. తడబాటులేదు. లేచి కిచెన్‌లోకి వెళ్ళింది. గ్లాసునీళ్ళు తాగి చక చకా వెనక్కు వచ్చింది. అరనిమిషంసేపు బ్రౌనీ అడుగుల్ని నడకనీ త్వర త్వరగా నడవటంలో బ్రౌనీ సంతరించుకునే అందాల్ని గమనిస్తూ అన్నీ మరచిపోయాడు.

"బ్రౌనీ... బ్రౌనీ..." సునీత గబగబా మళ్ళీ కిచెన్‌లోకివెళ్ళి మంచినీళ్ళు తెచ్చిచ్చింది. గ్లాసందుకుంటూ "బ్రౌనీ- ఐ వాంట్ యూ..." కలవరిస్తున్నట్లుగా అన్నాడు.

"తప్పుకాదూ ! యూ ఆర్ మారీడ్..."

"బ్రౌనీ నీ కర్థంకాదు. బ్రౌనీ... కాలం వృధా అయిపోతున్నది ! నీకు స్వీట్, నథింగ్స్ చెప్పలేకకాదు. నేను అలా వంచించను ! అర్థం చేసుకో బ్రౌనీ... బ్రౌనీ..."

చెయ్యి సున్నితంగా పట్టుకున్నాడు ! విచిత్రంగా చెయ్యి తీసేసుకుంది. అది విదిలింపుకాదు. వ్యతిరికతా కాదు. అనురక్తీకాదు.

"బౌనీ...బ్రౌనీ..."

చకచకా గ్లాసు పెట్టేందుకు వెళ్ళిపోయింది. అందంగా నడవాలని ఎంత ప్రయత్నిస్తారు ! అలాంటిది బ్రౌనీ నిర్లక్ష్యంగా నడిస్తే ఎన్ని అందాలు !

ఫోన్ మోగింది.

"హలో రాజా హియర్ !"

"నేనండీ రాధను ! మా కొలీగ్‌కు ఇప్పుడు బాగానే వుంది. కొరొనరీ కేర్ యూనిట్‌లో వుంచారు. వాళ్ళ అంకుల్ వచ్చారు. మీరు రండి నేను వచ్చేస్తాను."

"బౌ్రనీ...మైడియర్...నేను వెళ్ళి రాధను తీసుకువస్తాను. మళ్ళీ ఈ అవకాశంరాదు. నీకు నేనంటే అసహ్యమైతే చెప్పు. నిన్ను వేధించను. నీ అందాలను మనసులో పదిలంగా వుంచుకుంటాను. కానీ నీకు ఇష్టమైతే మాత్రం అనుభవాన్ని నాకు దూరం చెయ్యకు. నువ్వు దూరం చేసుకోకు. సమాజంకోసమో ఉద్యోగంకోసమో యవ్వనాన్ని బలిపెట్టకు ! నీవు అంగీకరించినా ...అవకాశం చేజారిపోయింది...అవకాశంచేజారిపోయింది...మళ్ళీ అవకాశం రావాలని కోరుకుంటున్నాను !"

కారు తాళాలు తీసుకుని గబగబ వెళ్ళిపోయాడు రాజా. పదిహేను నిమిషాల్లో రాజా రాధ తిరిగి వచ్చారు.

"సారీ సునితా !..." ఏదో చెప్పబోయింది రాధ. "నాకు 'సారీ' చెప్పనక్కర్లేదు ! నాకు మీ ఇంట్లో కాలం గడిచినట్లేవుండదు ! మీ లైబ్రరీ చూస్తుంటేనే రోజులు గడిచిపోతాయి !"

బౌ్రనీలో ఎక్కడా తడబాటులేదు. అసలు ఏం జరగనట్టే ప్రవర్తిస్తున్నది. రాజా ఆశ్చర్యపోయాడు.



బ్రౌనీని అర్థం చేసుకోవటం అతనివల్ల కాలేదు.

కేలెండర్‌వేపు చూసినప్పుడల్లా బ్రౌనీ గుర్తు వస్తోంది, విశ్రాంతిగా పడుకుంటే ఏ పుస్తకం తోనో హాయిగా కాలం వెళ్ళిపోయేది! ఇప్పుడు పుస్తకం తెరిస్తే అక్షరాలు కనబడుతున్నాయి. కానీ అర్థంకావటంలేదు. బ్రౌనీ మనసు నాక్ర మించేది. శూన్యంలోకి చూస్తుంటే, నిర్లక్ష్యంగా బ్రౌనీ నడుస్తున్నట్లు కనిపించేది. ఊపిరి విడిచి నప్పుడల్లా బ్రౌనీని గుండెలకి హత్తుకున్నట్లనిపించేది. బ్రౌనీ...బ్రౌనీ...బ్రౌనీ...బ్రౌనీ ఆబ్సెషన్ అయిపోయింది ... మానసిక స్వాస్థ్యానికీ రుగ్మతకూ మధ్య సరిహద్దురేఖ ఎంతపలుచనిదో అర్థమయేప్పటికి రాధ అడగనే అడిగింది. "ఏమిటి! ఈ మధ్య అన్యమనస్కంగా వుంటున్నారు?"

* * *

ఆ తరువాత ఎన్నాళ్ళకో తను వేసుకున్న మంటలో తానే కాలిపోతున్నప్పుడు, సృష్టిని కొనసాగించటానికి ప్రకృతి ఉద్దేశించిన ధర్మం, ఋతువుల్తో సంబంధంలేకుండా తామర తంపరగ పెరిగిపోండని మానవులనుద్దేశించిన ప్రకృతి ధర్మం సృష్టికోసంకాక, ఆనందంకోసమై పోయి,ఆనందాన్ని మానవాళి తరతరాలుగా జుర్రుకోవటం నెర్చుకున్న సహస్రాబ్దాల తరువాత... ఆ వరాన్ని బ్రౌనీ అనే దేవత ఇవ్వలేదనిగుండెలు ఘూర్ణిల్లగా, కణ కణమూ "బ్రౌనీ...బ్రౌనీ...బ్రౌనీ..." అని రాక్షసంగా దిక్కులుపిక్కటిల్లేట్లు కేకలు పెడుతుంటే...అప్పుడు... అదిగో ...అప్పుడు వచ్చింది బ్రౌనీ!!

అలా వచ్చినప్పుడే...విధి దయ తల్చిన ఒకానొక శోభాయమానమైన అమృతక్షణానవచ్చి 'అందమైన అనుభూతిగానైనా మిగుల్చుకుందాం ...శాశ్వతంగా మనస్సులో ముద్రించుకుందాం ...అంటే...అని చేతుల్లోకి తీసుకుంటే...

మూర్ఛపోయినంత పనిచేసింది.

రాజాకి బ్రౌనీ 'ఫిమేల్ ఫ్రిజిడిటీ'అనిపించక పోలేదు. అంత సెక్సీగా తన కళ్ళకు కనిపించిన చైతన్యం, జడమని నమ్మలేదు రాజా. నమ్మలేకపోయాడు. నమ్మనవసరంలేదు కూడా! మరైతే 'బ్రౌనీ' ఏమిటి?

రాజా బుర్ర బ్రద్దలైపోతున్నప్పుడు, గుండెల్లోని మంటలవేడి మెదడుకు పాకి మెరుపు తీగలాగా వెనక్కి గుండెల్లోకి తంతున్నప్పుడు అప్పుడొచ్చింది! ఏమిటి? బ్రౌనీకాదు! బ్రౌనీ వ్రాసిన లేఖ!




## లాండింగ్ ఫీల్డ్

ఓ యువతి మెడలో బంగారు విమానం బొమ్మతో గొలుసువేసుకుంది. ఆమె ఎదురుగా కూర్చున్న యువకుడు దాన్ని అదే పనిగా చూస్తున్నాడు. అది గమనించిన యువతి, "విమానం బొమ్మ అంత బావుందా?" అని అడిగింది.

కంగారుపడిపోయిన యువకుడు, "అబ్బెబ్బె విమానం కంటే... దాని లాండింగ్ ఫీల్డ్ ఇంకా బావుందండి!" అనేశాడు.

—గురు (హైద్రాబాద్)

కాపీ రైటింగ్ కుదురుగా నేర్చుకున్నచక్కటి అక్షరాలు ముద్దులొలుక బోస్తుంటే బ్రౌనీ రాసిన ఉత్తరం వచ్చింది. ఎవరో ఒకరు ఎప్పుడూ రాస్తూనే వున్నారు. వుంటారు. తెరచి చూదిన రాజాకు చరాచర భౌతిక ప్రపంచం అంతా





## చనిపోతాను

"నిన్ను పెళ్ళి చేసుకొందామనుకొంటున్నాను! నువ్వు తిరస్కరిస్తే...నేను చచ్చిపోతాను!" ప్రేమగా వీణ కళ్లలోకి చూస్తూ అన్నాడు రేవంత్.

వీణ అందుకు అంగీకరించలేదు!

అన్నట్లుగానే... అరవై ఏళ్ళు నిండిన తర్వాత గుండె జబ్బుతో రేవంత్ చనిపోయాడు.

—గురు (హైద్రాబాద్)

శూన్యమైపోయింది ! ఎన్నిమార్లు చదివాడో ! తెలియాలంటే చదరంగం గళ్ళలెక్క వచ్చిన వాడు కూడా ఓడిపోతాడు.

ఎంత త్వర త్వరగా నడుస్తూందో చలాకీగా వుంటుందో, అలా రా సిం ది. అర్థవంతంగా, అరవైలైన్ల అందమైన పద్యానికి రాసిన సినాప్సిస్‌లా రెండులైన్లు రాసింది.

'రాజా ! నిజమే నాకేం తెలియదు ! చెప్పినా అర్థంకాదని నీవన్నప్పుడు ఎం దు కు అర్థం కాదులే అనిపించింది. ఇప్పటికి తెలిసింది ! నేను నీ దాన్ని...నన్నేం చేసుకుంటావో నీ ఇష్టం...'

ఎక్కడ సంపాదించిందో తుమ్మెద మకరందాన్నాస్వాదిస్తుండగా తీసిన ఫోటో జతవరిచింది. అందులోనూ ఆ పువ్వు ఇంకా పూర్తిగా విచ్చుకోని పువ్వు అని స్పష్టంగా తెలుస్తోంది !!

లక్షసార్లు ఉత్తరం చదువుకున్నాడు. కోటిసార్లు ఫోటోచూసాడు. శతకోటి భాష్యాలు చెప్పుకున్నాడు.

విడీవిడని మొగ్గనని బొన్నీ చెప్పుతున్నది !!

పదిలంగా దాచుకున్నాడు.

పదేపదే పలవరించాడు.

పనిమీద మనసు లగ్నంకావడంలేదు. అదుపు తప్పిపోతోందని స్ప ష్టం గా తెలుసుకున్నాడు. స్వాస్థ్యం చెడకూడదు. నీగ్రో సుందరి బొమ్మ తీసేసాడు. ఉత్తరమూ ఫోటో పదిలంగా అరగంట శ్రమపడితేనేగానీ దొరక్కుండా దాచుకున్నాడు.

నమ్మకం తొలుస్తూనేవుంది ! బొన్నీ వస్తుంది. మళ్లీ అవకాశం వస్తుంది. బొన్నీతో...పోనీ... అంతదాకా వద్దు ! పూర్తిగా చైతన్యంతో వున్న బొన్నీ ఒక్కసారి కౌగిలిలో ఇమిడిపోతే చాలు !

అబ్బా ! బొన్నీ...ఒక్కమారు చే రు వై తే వెయ్యివోల్టుల విద్యుచ్ఛక్తి ప్రవహించినట్లుంటుంది ఆ శక్తి చాలు ! మరేం కోరకుండా మనసునిండా వెన్నెలనింపుకుని...శాశ్వతంగా ముద్రవేసుకోవటానికి...

పగటికలలు పెరిగిపోయాయి. ఆబ్సెషన్‌ని ఎదుర్కోటం చేతకావటంలేదు. మండిపోతున్న పెంకుటింటి కప్పుమీద వాసాలు కాలి పగిలిపోతుంటే, తూటాల్లా దూసుకుపోయే మే కు ల్లా గా అణువణువూ పేలుతున్నది !


అప్పుడొచ్చింది ! అప్పుడొచ్చింది ! బొన్నీ ...బొన్నీ...బొన్నీకాదు !

శుభలేఖ ! బొన్నీ పెండ్లి !

"ఏవండోయ్ ! సునీత పెండ్లి ! ఇన్విటేషన్ వచ్చింది ! మనం తప్పకుండా వెళ్ళాలి !"

"వెళ్ళాలి ! వెళ్ళాలి ! తప్పకుండా వెళ్దాం!" బొన్నీ పీటలమీద 'సునీత'లాగా కూ ర్చుం ది.

సునీతలో బొన్నీకోసం వె ది కా యి కళ్లు !




(ఇంకావుంది)

సునీత పెళ్ళిపందిట్లో రాజావైపు చూడలేదు. కొద్దిమంది సన్నిహితులమధ్య నిరాడంబరంగా శాస్త్రోక్తంగా జరిగిపోయింది సునీత పెళ్ళి.

రాజా రాధ అక్షింతలు వేసేందుకు వెళ్ళారు. ఎక్కడినుంచో అక్షింతలు విసరటం రాజాకు ఇష్టంవుండదు.

గ్లాస్కో పంచెకట్టి సిల్కులాల్చీవేసి పైపంచె వేసుకున్న రాజా పొడవుగా హుందాగా కని పిస్తున్నాడు. ఖాళీ అయిపోయిన మెదడుమాత్రం కళ్ళలోని బోళాతనంగా కనబడటాన్ని ఎవరూ గుర్తించలేదు. గుర్తించరు.

వధూవరుల నెత్తిమీద అక్షింతలు చల్లాడు. అప్పుడు తలెత్తింది సునీత. ఒక రెండు క్షణాలు రాజా కళ్ళల్లోకి చూసింది.

ఆ చూపు...బేలగా వుంది.

ఆ చూపు అమాయకంగా వుంది.

ఆ చూపు...నాకు చాలా తెలిసింది అన్నట్లు ఇంటెలిజంట్‌గా వుంది.

ఆ చూపు...ఇప్పటికీ నేను నీదాన్నే అన్న ట్లుంది.

ఆ చూపు...నామీద కోపమా? అని బుజ్జ గిస్తున్నట్లుగా వుంది.

ఆ చూపు...ఈ ఒక్క తప్పుకీ క్షమించెయ్. నేను నీదాన్నిగదా క్షమించలేవా అన్నట్లుంది.

అబ్బ! అప్పుడు మళ్ళీ 'బ్రౌనీ' అయింది సునీత.

రాజా చేతులు అక్షింతలు చల్లాయి. పెదవుల మాట వినపడకుండా మంగళ వాయిద్యాల హోరులో బ్రౌనీ...బ్రౌనీ అని గొణిగాయి.

కాలం గడిచిపోయింది. పోయిందా?

పోలేదు. కాలం ఒక్క దిశలోనే పోతుంది. దీన్దుంపతెగ ముందుకేపోతుంది. ముందేదో వుం దని వూరిస్తూ, శూన్యహస్తాలు చూపి నవ్వుతూ మరింత ముందుకే వెళ్తూ తన వెంట పరిగెత్త మంటుంది.

బ్రౌనీ...బ్రౌనీ...

కల్పాంతాలు గడిచిపోయాక మళ్ళీ అప్పు డొచ్చింది బ్రౌనీ.

సునీత మొగుడిగార్ని ప్రభుత్వం వారు ఏదో చెవలాయి డెలిగేషన్తో పాటు అమెరికా వెళ్ళ మన్నారు. వారు వెళ్ళారు.

అప్పుడొచ్చింది బ్రౌనీ!

రాజుకుంది నిప్పు. నింపాదిగా తగలడుతు న్నాడు రాజా. కొద్దిగా కొద్దిగా పూర్తిగా మంటలు నిండాయి. అగ్నిపర్వతాలు బ్రద్దలైనాయి.

"ఏవండోయ్ సునీతొచ్చింది" అని రాధ కేకేస్తే వెళ్ళాడు. దూరంగా కిచెన్‌లోంచి రాధ వచ్చేలోపల ముందుగది తలుపు అబగా తీశాడు! రిక్షావాడిని పంపేసింది సునీత.

సూట్‌కేస్‌తో గుమ్మంలోకొచ్చింది. ఎదురుగా నిలబడ్డ రాజా "బ్రౌనీ" అన్నాడు గద్గదంగా! బ్రౌనీ వచ్చిందన్న సంతోషం వొళ్ళంతా నిండినా బయటకు తెలియచేసే భాగ్యం కంఠానికే కలిగింది.



శుభాకాంక్షలు

ఆ రోజు వీణ పుట్టిన రోజు. రేవంత్ ఓ పూల గుత్తిని ఆమెకు ఇచ్చి శుభాకాంక్షలు అందజేశాడు. వెంటనే వీణ, రేవంత్ నుదుటి మీద ముద్దు పెట్టుకుంది. క్షణం ఆలస్యం చెయ్యకుండా బయటకు వెళ్ళిపోబోయాడు రేవంత్.

"క్షమించండి! మీ మనసు నొప్పించినట్లు న్నాను..." బాధపడ్తూ అంది వీణ.

"అబ్బెబ్బె...అదేంలేదండీ! ఓ బుట్టతో పూలు కొనుక్కొని వద్దామని వెడ్తున్నాను!" అన్నాడు రేవంత్.

—గురు (హైద్రాబాద్)

గద్గదంగా బ్రౌనీ...అన్నాడు.

ఆ చర్మం అలాగే ఆరోగ్యంగా మెరుస్తున్నది. ఆ నునుపు అలాగే నీడలు తేలుతూంది. ఆ చూపులు అలాగే, ఆ నడక అలాగే!

ఇంకా నయం!! పొట్టంతా ఎత్తుగా, అసహ్యంగా చీదరగా రాలేదు. అమ్మయ్య! బ్రౌనీ గాడ్ ఈజ్ గ్రేట్.

ఆ రాత్రి....ఆ రాత్రి....ఆ కాళరాత్రి... తెల్లవారితే తన విద్యార్థులను వెంట తీసుకుని మూడు రోజులు పర్యటించనున్నది రాధాదేవి. తెల్లవారుఝామున మూడు గంటలకు బండి.

"ఏమండీ! సునీతను వదిలి వెళ్ళాల్సొస్తున్నది. జాగ్రత్తగా చూడండి. రేపు వాళ్ళ బంధువుల ఇంటికి వెళ్ళిపోతుందేమోలెండి! నేను లేకుండా ఒంటరిగా ఎలా వుంటుంది?"

ఈ చెవిలో దూరి ఆ చెవిలోనుంచి పోయాయి. మతలబులూ, కైఫీయతులూ, తప్పెళాలూ, టైమింగ్సూ—ఇంకా ఇంకా...రాధ బండెక్కింది!

కారు పోర్టికోలో పెట్టేసరికి మూడున్నర అయింది. చలి కొరుకుతున్నది. వీధుల్లో మెర్క్యూరీ లైట్లు మసకేసిన కోరికలాగా మంటలేని గుండె లాగా మంచు మధ్య వేదాంతం చెపుతున్నాయి. డోర్స్ లాక్ చేసేసరికి తలుపు తీసి లైట్ వేసింది బ్రౌనీ... అదే బ్రౌనీ... ఏం మారలేదు!

తమకంగా 'బ్రౌనీ' అన్నాడు.

వరండాలోంచి హాల్లోకి వెళ్తున్నారు. ముందు 'బ్రౌనీ' వెనుతిరిగింది. వేగిపోతూ ఆశగా ఆమె

అర్థమైందా?

—మాధవ్



నడుంచుట్టూ చేతులువేయాలనుకున్నాడు. బ్రౌనీ చాలా చలాకీగా వుంటుంది.

కోరికల్తో తడబడే రాజా అడుగులు బ్రౌనీ వేగాన్ని అందుకోలేదు! త్వరత్వరగా లోపలికి అడుగులు వేసిన బ్రౌనీ "నాకు నిద్ర వస్తోంది! మీరు వెళ్ళి పడుకోండి!" అంటూ బెడ్ రూమ్‌లోకెళ్ళి తలుపు వేసేసుకుంది!

అంత తీవ్రంగా ఏ కోరికా దహించలేదు. మరి కాదనుకున్న అవకాశం వచ్చింది. యుగాలు వేచివున్న అవకాశం వచ్చింది.

బ్రౌనీ... ఏమిటి?

హతాశుడై బట్టలుకూడా మార్చుకోకుండా సోఫాలో కూలబడిపోయాడు. షూస్‌విప్పనికాళ్ళన లాగే టీపాయ్ మీద పెట్టి అచేతనంగా! జడీభవించి శూన్యంతోకి చూస్తూ వుండిపోయాడు.

"అయ్యగారూ!" తెల్లారాక కాఫీ కప్పుతో పనిమనిషి ప్రత్యక్షమైంది. బ్రౌనీ వంటింట్లోంచి వూడిపడకుండా పనిమనిషికి ఏమిటేమిటో పురమాయిస్తూ వుంచేసింది!

భోజనానికి మాత్రం తానే వచ్చి పిలిచింది. ఏ ఉద్రేకాలూ లేవు! ఆశలూలేవు! కానీ మెతుకు గొంతు దిగటం లేదు.

"భోజనం చెయ్యరా?" అంది బ్రౌనీ.

"తినక్కర్లేదు కడుపునిండిపోయింది!" అన్నాడు రాజా. బ్రౌనీ ఏం మాట్లాడలేదు, భోజనం చేస్తూనే సూట్‌కేస్ సర్దింది. అంతా చూస్తూనే వున్నాడు రాజా. పనిమనిషిని రిషా పిలుచుకు రమ్మంది. "నేను కార్లో డ్రాపి చేస్తాను గదా!" అన్నాడు.

"వద్దు! మీకు రాత్రంత్రా నిద్రలేదు! నేను వెళ్తాను" అంది.

ఎందుకో అదే ఆఖరి అవకాశం అనిపించింది. ఇంకేమీ వద్దు...స్వప్న హకో ల్పోని బ్రౌనీ కౌగిలి...ఒక్కసారి చాలు!...బ్రౌనీకి ఫిజిడిటీ లేదు! తనకు తెలుసు! ఆనాడు మూర్ఛపోయినంత పనైన బ్రౌనీ'–ప్రత్యేకమైనఅతివ బ్రౌనీ.. మొదటిరాత్రి అనుభవం ఎలా వుందో...అడిగి.. అప్పుడు సిగ్గులు పూస్తే ఆ చామనఛాయ ఎత్తు బుగ్గల్లో...చూడాలనుకున్నాడు పోనీ...అదొద్దు ఒక్కసారి ...బ్రౌనీ కౌగిలి పని మనిషి రిషా కోసం వెళ్ళింది! అర నిమిషం అవకాశం! అప్పుడొచ్చే అనుభవం చాలు...తను మామూలై పోతాడు ఇంకా బ్రౌనీ రూపం కాల్చాదు! ఆలోచనలు మండవు!

కానీ... బ్రౌనీ... పనిమనిషి అటు వెళ్ళగానే గభాలున బాత్‌రూమ్‌లోకి వెళ్ళింది!!

"రిషా వచ్చిందమ్మగారూ" అని పనిమనిషి అరిచేదాకా బయటకు రాలేదు.

"నేను వెళ్తానండీ!"

రాజా నిట్టూర్చాడు. "పెళ్ళయాకైనా అలవాట్లు మారాలి! వెళ్ళొస్తానని అనకూడదా?"

ఆ గొంతు మళ్ళీ రాజా చెవిలో కితకితలు పెట్టింది. మళ్ళీ శరీరం వేడిగా కణ కణాలుగా విడిపోతున్నది. బ్రౌనీ మాట్లాడలేదు. బ్రౌనీ వెళ్ళిపోవటం తెరచివున్న అతడి కళ్ళకి కనిపించనే లేదు!

ఆ రోజు రాజా జాబు వ్రాశాడు:

"మైడియర్...



## తల్లి?

లక్షాధికారి కొడుకు లక్ష్మణ్‌తో అంది సుందరి "డియర్! నన్ను అపార్థం చేసుకున్నావు- నేను తల్లి కాబోతున్నాను. అన్నది నిజమే, కానీ నువ్వనుకున్నట్టు కాదు, నీకు తల్లిని కాబోతున్నాను, అంటే మీ నాన్నను చేసుకుంటున్నా"

—ఎస్. రుద్రాణి (గుంటూరు)

ఉపసంహరించుకుంటున్నాను. మనసా వాచా కర్మణా నిన్ను ద్వేషించాలి. ద్వేషించటమే న్యాయం! నేను అలా దూరమైనా నీ పాతివ్రత్యం నిలబడుతుందని నీ నమ్మకం! అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ నీకేం తెలియదు! ఏదో తెలిసిందన్నావు! నీ బొంద! ఏం తెలిసింది! పాతివ్రత్యం... అనుకున్నావు. కాబోలు వందల సంఘటనల్లో విడిపోయి పెరిగిన ఏక గర్భ జనితులు పిల్లల్ని కన్నారు అంతే మగ...ఆడ అది ప్రకృతి ధర్మం? దానికర్థం ఏం మిగిలింది. ఇంకెక్కడి పాప పుణ్యాలు! పాపమే ఐతే బిడ్డలు ఎందుకు పుట్టారు? నీ ధర్మ పన్నాలు వేరే వున్నాయను కుంటాను. అదే నిజమైతే, మరి స్వర్లోకపు శాసనమైతే, వాళ్ళకు పిల్లలెందుకు పుట్టారు?

అయినా కనపడని వాటికోసం పాకులాడే నీలాంటివాళ్ళు, నువ్వేమిటో నీకే తెలియని నీలాంటి మూర్ఖులు, ఎందర్ని పిచ్చివాళ్ళని చేస్తారో! నేను పిచ్చివాణ్ణయితే నీ అందానికి నన్ను బలిపెట్టి నీ అహాన్ని జోకొట్టేదానివి కదూ?

ఇందులో శత సహస్రాంశం కూడా నీ కర్థం కాదు. అలాగే బతుకు! అదే హాయి! ఆలోచించే వాళ్ళంతా మానసికంగానో భౌతికంగానో చస్తారు. నీలాంటివాళ్ళు హాయిగా పిల్లల్ని పెడుతూ, ముప్పొద్దులా నెమరేస్తూ ...కాకపోతే రెండుకాళ్ళ మీద నడుస్తూ...హాయిగా బతుకుతారు! నువ్వూ అలాగే బతుకు!!

ఉపసంహరించుకుంటున్నాను మరెన్నడూ బ్రౌనీ అని పిలవను

సెలవా!

గుడ్‌బై ఫర్ ఎవర్! మై ఫెమ్ ఫెతాల్ ❋

మొదలు —మల్లిక్

